www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 25 ఏప్రిల్ 2023

5

కాకినాడ

బంక మట్టితో సూక్ష్మ కళాఖండం

ప్రజాశక్తి - పెద్దాపురం

సూక్ష్మ కళాఖండాల తయారీలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన సూక్ష్మ కళాఖండాల శిల్పి తాళాబత్తుల సాయి బంకమట్టితో కుండ సూక్ష్మ కళాఖండాన్ని రూపొందించి దానికి బంగారు టాప్‌హెడ్ ఏర్పాటు చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని బంకమట్టితో 14మిల్లీమీటర్ల పొడవుతో సూక్ష్మ కుండను రూపొందించా నన్నారు. ఈ కుండకు 100 మిల్లీగ్రాముల బంగారంతో టాప్ తయారు చేసి కుండకు ఏర్పాటు చేశానన్నారు. ఈ కళాఖండాన్ని రూపొందించేందుకు రోజుకు ఒక గంట చొప్పున రెండు రోజుల్లో రెండు గంటల పాటు సమయం పట్టిందన్నారు.

సూక్ష్మ కళా కుండ

సామర్లకోటలో కరపత్రాలు సిపిఎం నాయకులు

గుడ్డు వెరీ బ్యాడ్

- చిన్నారుల ఆరోగ్యాలతో చెలగాటం
- అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు సరఫరా
- ఉడకబెట్టిన తర్వాత బండారం బట్టబయలు
- కుళ్లి పోయి దుర్వాసన

పాడైన గుడ్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

నిత్యం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యత లేని గుడ్లు సరఫరా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో వారం రోజుల క్రితం వివిధ సెంటర్లకు అందజేసిన గుడ్లు చిన్నవిగా, పాడైనవి పంపిణీ చేయడంతో పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన గుడ్లు ఉడకబెట్టిన తర్వాత కుళ్ళి...దుర్వాసన రావడంతో లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేసామని జగ్గంపేట, కిర్లంపూడి, సామర్లకోట, పెద్దాపురం ప్రాజెక్టుల పరిధిలోని పలువురు అంగన్వాడీలు తెలిపారు.పొరపాటున అభం శుభం తెలియని చిన్నారులు వీటిని తింటే వారి పరిస్థితి ఏంటని,పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడటం సరికాదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో 10 ప్రాజెక్టుల పరిధిలో 1986 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 12,526 మంది గర్భిణులు, 11,980 మంది బాలింతలు, మూడు సంవత్సరాల లోపు 60,751 మంది, 3 నుంచి 6 సంవత్సరాల లోపు 30,523 మంది చిన్నారులు ఉన్నారు. అయితే ప్రభుత్వం వీరందరికీ ప్రతిరోజు ఒకటి చొప్పున నెలకు 25 గుడ్లు అందజేస్తుంది. ఆయా కేంద్రాలకు నెలలో మూడు సార్లు బిక్కవోలు మండలం బలభద్రపురానికి చెందిన సత్య భాస్కర పౌల్ట్రీ పరిశ్రమ కాంట్రాక్టు సంస్థ ద్వారా ఇవి పంపిణీ అవుతాయి. గత నెలలో కాకినాడ జిల్లాలో మొదటి విడతలో 10,43,555 గుడ్లు, రెండో విడతలో 9,24,183, మూడో విడతలో 6,47,342 గుడ్లు పంపిణీ చేశారు. నాణ్యమైన గుడ్ల సరఫరా కోసం ప్రభుత్వం సంబంధిత కాంట్రాక్టు సంస్థకు ఒక్కో గుడ్డుకి రూ.4.26 పైసలు, రవాణా ఛార్జీల కోసం రూ.0.99 పైసలు అందజేస్తుంది. అయితే అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గుడ్లలో నాణ్యత లోపిస్తుందని పలువురు లబ్ధిదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

కుళ్లిన గుడ్లు...!

పలు సందర్భాల్లో విద్యార్థుల కోసం ఉడకబెట్టిన కోడిగుడ్లు కుళ్లిపోతున్నాయని, రంగుమారి దుర్వాసన వస్తుండడంతో వాటిని చెత్త కుప్పల్లో పడేయాల్సి వస్తుందని అంగన్‌వాడీలు తెలిపారు. నిత్యం ఏదో ఒకచోట కుళ్లిన గుడ్లు బయటపడుతున్నా అధికారులు తనిఖీలు ఎందుకు చేపట్టడం లేదంటూ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. పౌల్ట్రీల నుంచి నాణ్యమైన గుడ్లను సేకరించి కేంద్రాలకు సరఫరాచేయాల్సి ఉంది. కానీ ఏజెన్సీ నిర్వాహకులు చిన్నపాటి, నాసిరకం గుడ్లను తక్కువ ధరకు కొనుగోలుచేసి సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారంలో రెండు రోజులు ఆ కేంద్రాలకు గుడ్లను నేరుగా సరఫరా చేయాలని నిబంధనలు చెబుతున్నా అవేమీ పాటించడం లేదు. గుడ్లు సాధారణ వాతావరణంలో 10 నుంచి 12 రోజులు, శీతల వాతావరణంలో 20 నుంచి 25 రోజులు నిల్వ ఉంటాయి. పౌల్ట్రీల నుంచి ఏజెన్సీ నిర్వాహకులు సేకరించడానికి నాలుగు రోజుల సమయం పడుతుంది. కేంద్రాలకు చేరేసరికి మరో మూడు రోజులు పడుతుంది. లబ్ధిదారులకు అందిన తర్వాత మూడు నుంచి నాలుగు రోజుల్లో గుడ్లు తినాలి. లేదంటే కుళ్లిపోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం వేసవి కావడంతో అతికొద్ది రోజుల్లోనే గుడ్లు పాడవుతున్నాయి. అయినా ఏజెన్సీ నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండానే సరఫరా చేస్తున్నారు.

ఉడకబెట్టిన తర్వాత గుడ్లు

డస్ట్‌పాన్‌లో పాడేసిన గుడ్లు

సక్రమ పర్యవేక్షణ ఉండాలి

ప్రస్తుతం వేసవి కావడంతో గుడ్లు త్వరగా పాడవుతున్నాయి. పలు కేంద్రాల్లో ఉడకబెట్టిన తర్వాత కుళ్ళి దుర్వాసన వస్తున్నాయి. ఐసిడిఎస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నాణ్యమైన గుడ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

ఇ.చంద్రావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి

ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

పౌష్టికాహారం అందడం లేదు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న గుడ్లు నాసిరకంగా ఉంటున్నాయి. పౌష్టికాహారం కోసం అక్కడికి వెళుతున్నా నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వం పేదలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి.

జి.సత్యవేణి, గర్భిణి, ఉండూరు, సామర్లకోట మండలం

ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటాం

ఏజెన్సీ నిర్వాహకులు కచ్చితంగా నాణ్యమైన గుడ్లను మాత్రమే సరఫరా చేయాలి. ఒకవేళ ఎక్కడైనా నాణ్యత లోపిస్తే తమకు ఫిర్యాదులు చేస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు సూపర్వైజర్ల ఆధ్వర్యంలో పలు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తున్నాం.

కె.ప్రవీణ, ఐసిడిఎస్ పీడీ, కాకినాడ జిల్లా

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై

సిపిఎం ప్రచార భేరి

ప్రజాశక్తి - సామర్లకోట

బిజెపి ప్రభుత్వం దేశంలో అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మెహర్ కాంప్లెక్స్ వద్ద నుండి ఈ ప్రచార భేరి యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలోని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బిజెపి దుర్మార్గపు ఆలోచనలతో సామాన్యుల పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందని అన్నారు. కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తూ సామాన్యులకు హాని చేస్తున్న బిజెపి విధానాలను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని అన్నారు.

అందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వంగా పరిశ్రమలను వాడరేవులను ఆఖరికి మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు అమ్మేస్తున్న మోడీని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని అన్నారు. ప్రజల మధ్య విద్వేష మతతత్వ చిచ్చులను రాజేసి మైనార్టీలకు భరోసా కల్పించాల్సింది పోయి వారిని దేశంలోనే లేకుండా మోడీ బుల్డోజర్ రాజకీయాలు నడుపుతున్నారని అన్నారు. దేశాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.

రానున్న ఎన్నికలలో బిజెపికి అంటగాగుతున్న పార్టీలను వ్యతిరేకించాలని అన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర ధరలకు అదుపు చేయలేని చేతకాని ప్రభుత్వం బిజెపినే అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కరణం శ్రీనివాస్ నాయకులు పవన్, ఐటీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాలకు సాయం

పట్టాలను అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో మరణించిన ఇద్దరి కుటుంబాల సభ్యులకు జీవనోపాధి సహాయంగా ఒక్కొక్కరికీ రెండు ఎకరాల చొప్పున వ్యవసాయ భూమి పంపిణీ చేస్తూ, సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలో రైతులు పండించే ధాన్యం అంతా రైతు భరోసా కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలని పెద్దాపురం తహశీల్దార్ వజ్రపు జ్జితేంద్ర అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని గ్రామాల క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు, రైస్ మిల్లర్లతో రబీ ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల సిబ్బంది అధికారులు సమన్వయంతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కిసాన్ సంఘం అధ్యక్షులు గోపు నారాయణమూర్తి మాట్లాడుతూ గత ధాన్యం కొనుగోలు సీజన్లో జరిగిన పొరపాట్లను అధిగమించి కట్టుదిట్టంగా ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు చేయించాలన్నారు. మండల వ్యవసాయ సలహా మండల కమిటీ చైర్మన్ ఇనుకొండ విష్ణు మాట్లాడారు. కార్యక్రమంలో నిడదవోలు రాంబాబు, పరిమి శ్రీనివాస్,నరం సత్యనారాయణ, ఉదయ్ కుమార్,కుంచే అఖిల్,చిక్కాల విజయదుర్గ పాల్గొన్నారు.

26న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 26 వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర తెలిపారు. చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండా లోని 17 అంశాలపై చర్చ అనంతరం జరిగే కాంట్రాక్టు కమిటీ సమావేశంలో రెండు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది సమావేశానికి సకాలంలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

గాంధీజీ గ్రామ స్వరాజ్య ఆశయానికి కృషి

ప్రజాశక్తి - యంత్రాంగం

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉత్తమ జిల్లా స్థాయి, మండల స్థాయి గ్రామ సర్పంచ్‌లను ఘనంగా సత్కరించి, అవార్డులు ప్రధానం చేశారు. జడ్‌పి కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయాల్లో సభలు నిర్వహించి వివిధ అంశాల వారీగా ఎంపిక చేసిన ఉత్తమ సర్పంచ్‌లను సత్కరించారు.

కాకినాడ జిల్లా పరిషత్ సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ముఖ్య అతిథిగా జిల్లాలో వివిధ సుస్థిరాభివద్ది లక్ష్యాల సాధనలో ఉత్తమ ఫలితాలను సాధించి గ్రామ పంచాయితీల సర్పంచ్ లను సత్కరించారు. సుస్థిరాభివద్ది లక్ష్యాల సాధన ద్వారా గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్య ఆశయ సాకా రానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సర్పంచ్‌లు, అధికారులను కోరారు. 1993లో 73వ రాజ్యాంగ సవరణ తెచ్చిన ఏప్రియల్ 24వ తేదీని ఏటా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలతో వేడుకలను ప్రారంభించి, జాతిపిత గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. కార్యక్రమంలో వివిధ సుస్థిరాభివద్ది లక్ష్యాల సాధనలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన 11 పంచాయతీల సర్పంచులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు. అంశాల వారీగా పేదరిక నిర్మూలన, సుస్థిర జీవనోపాధులు అంశంలో యు.కొత్త పల్లి మండలం గోర్స గ్రామం, సుపరిపాలన కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ, కొవ్వూరు.. ఆరోగ్య పంచాయతీలో తుని మండలం రాజుపేట, ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీలో యూ.కొత్తపల్లి మండలం రమణక్కపేట, తొండంగి మండలం పైడికొండ, తాగునీటి సమృద్ధిలో కరప మండలం పెనుగుదురు, పచ్చదనం, పరిశుభ్రం అంశంలో కొటనందూరు మండలం బిళ్లనందూరు, తుని మండలం కె.ఓ.మల్లవరం, మౌలిక వసతుల స్వయం సమృద్ధిలో కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు, కరప మండలం పెనుగుదరు, సాంఘిక భద్రతలో కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం ఎంపికయ్యాయి. కార్యక్రమంలో ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, జడ్‌పి సిఇఒ ఎన్.వి.వి.సత్యన్నారాయణ, డిపిఒ ఆర్.విక్టర్, డిఆర్‌డిఎ పీడీ శ్రీరమణి, ఐసిడిఎస్ పీడీ ప్రవీణ, జడ్‌పి డిప్యూటీ సిఇఒ ఎవి రమణారెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారులు పి.నారాయణమూర్తి, కెఎన్‌వి ప్రసాద్, ఎంపిడిఒలు, సర్పంచ్‌లు, ఇఒపిఆర్‌డిలు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు మండలంలో ఎంపికైన మూడు గ్రామాలలో ప్రథమ స్థానం పెదబ్రహ్మదేవం, ద్వితీయ స్థానం గోంచాల. తతీయ స్థానం హుస్సేన్ పురం గ్రామాల సర్పంచులు నీలపాల సత్య నారాయణ, చోడిశెట్టి వెంకటరమణ, మార్ని నాగమణి, ఆయా గ్రామాల కార్యదర్శులను దుశ్శాలువాలతో సత్కరించి అవార్డులు బహుకరించారు ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ట్రైనీ కలెక్టర్ ప్రకార్ జైన్, ఎపిడిఒ డి.శ్రీ లలిత, తహశీల్దార్ లక్ష్మీ నరసకుమారి, తదితరులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాకతిప్ప, మూలపేట పంచాయతీలు ఎంపిక కాగా జిల్లా స్థాయిలో గోర్స, రవణక్క పేట పంచాయతీలు ఎంపిక కావడంతో ఆయా పంచాయతీల సర్పంచులకు అధికారులు నాయకులు దుశ్శాలువాలతో సన్మా నించి, అవార్డులను అందజేశారు. **పెద్దాపురం** మండల పరిషత్ కార్యాలయంలో చదలాడ, చిన్న బ్రహ్మదేవం,దివిలి,జే తిమ్మాపురం, కొండపల్లి, మరలావా, పులిమేరు, రాయ భూపాలపట్నం, ఆర్‌బి కొత్తూరు, సిరివాడ,తాటిపర్తి పంచాయతీల సర్పంచ్‌లకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు పంపిణీ చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు పాగింగ్ మిషన్లను పంపిణీ చేశారు. ఎంపిపి పెంకే సత్యవతి ఎండిఒ కరక హిమ మహేశ్వరి, వైస్ ఎంపిపి మిరియాల రాజ పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలో ఉన్న 17 పంచాయతీలకు గాను 12 పంచాయతీలకు అవార్డులు రావడంపై ఎంపీపీ రాయుడు సునీత హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక అవార్డులు సాధించిన కోరంగి, మరో 11 పంచాయతీలను సర్పంచులను, పాలకవర్గ సభ్యులను, ఎంపిటిసిలను, కార్యదర్శులను ఆమె సత్కరించి ఆయా విభాగాల వారీగా సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపిడిఒ అనుపమ, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, దున్న జనార్ధన్ రావు, కుడుపూడి శివన్నారాయణ, ధూళిపూడి బాబీ, కొపనాతి నాగరాజు పాల్గొన్నారు. **కరప** మండల కార్యాలయంలో ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు పెనుగుదురు, వేళంగి, విజయ రాయుడుపాలెం, పాతర్లగడ్డ, పెదకొత్తూరు, వాకాడ, పెద్దాపుర పాడు, కూరాడ, గ్రామాల సర్పంచ్‌లకు అవార్డులకు అందజేశారు. ఎంపీడీవో కే స్వప్న, తహశీల్దార్ పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **గండేపల్లి** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చలగళ్ళ దొరబాబు మండల పరిధిలో 10 పంచాయతీలు సర్పంచులకు అవార్డులు అందజేశారు. ఎంపిడిఒ వెంకటరామన్, జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపిపి బిత్రా వెంకటలక్ష్మి రమణ పాల్గొన్నారు.

అవార్డులు అందజేసి... ఉత్తమ సర్పంచ్‌లతో కలెక్టర్ కృతికా శుక్లా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

గృహ నిర్మాణాలు ముమ్మరం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత వాతావరణం అనువుగా ఉన్నందువల్ల గృహ నిర్మాణ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కాకినాడ అర్బన్ పరిధిలో హౌసింగ్ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ కతికా శుక్లా కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్ కుమార్, హౌసింగ్, డిఆర్‌డిఎ, మెప్మా, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలతో కలిసి సమీక్షించారు. కొమరగిరి, నేమాం-4, పండూరు, ఏపీ.త్రయం జగనన్న కాలనీలలో జరుగుతున్న గృహ నిర్మాణాల దశల వారీ పురోగతిని, ఎస్.హెచ్.జీ రుణాలు మంజూరు, తాగు నీరు, విద్యుత్, రహదారులు వంటి సౌకర్యాల కల్పన అంశాలపై కలెక్టరు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో కాకినాడ పట్టణంలో మంజూరైన ప్రతి గృహాన్ని గడువు లోగా పూర్తి చేయాలన్నారు. ఎంఆయు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే ఎస్.హెచ్.జీ రుణాలు మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగేవిధంగా చూడాలన్నారు. ఎస్.హెచ్.జీ రుణాల మంజూరుపై డిఆర్‌డిఎ, మెప్మా అధికారులు మరింత దృష్టి పెట్టి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టా పొందిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టి పూర్తి చేయడంతో పాటు, జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, ఎడిసి సీహెచ్.నాగ నరసింహారావు, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, ఎపిఈపిడిసిఎల్ ఇఇ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ ఎం.శ్రీనివాస్, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నిర్మాణం పూర్తి ఎప్పుడని అడక్కండి..
కావాలంటే మళ్లీ శంకుస్థాపన చేస్తారు..!!

గడువులోగా సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టర్‌లో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

జిఒ 08 అమలు చేయాలి

తోలుబొమ్మలాటకళాకారుల సమాఖ్య అధ్యక్షుడు ఏడుకొండలు

రాష్ట్ర ప్రభుత్వం తోలుబొమ్మలాట కులస్తులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేరుస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 08 ను తోలుబొమ్మలాట కులస్తులకు వెంటనే అమలు అయ్యే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను సోమవారం స్పందన కార్యక్రమంలో కోరారు. తోలుబొమ్మలాట కులస్తులు బిసి. బి కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకునేందుకు అధికారులు సహకరించాలని కలెక్టర్‌ను కాకినాడ స్పందన కార్యాలయంలో కలిసి వినత పత్రం అందజేసినట్లు అనపర్తి ఏడుకొండలు తెలిపారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కాకినాడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం కలెక్టరు కృతికా శుక్లా, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ చలివేంద్రం రానున్న 40 రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. పాఠశాలలు ఈ నెల ఆఖరి వరకు ఉంటున్నందున వాటర్ బెల్ కాన్సెప్ట్ తప్పనిసరిగా అమలు అయ్యే విధంగా ప్రతి గంటకు విద్యార్థులు మంచినీరు తాగే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కాకినాడ కార్పొరేషన్ కార్యాలయ స్పందనలో వచ్చిన ప్రతీ ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్పందనలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చునన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, కార్యదర్శి ఏసుబాబు,, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీప్లానర్ హరిదాసు, ఎంహెచ్‌ఒ డాక్టర్ పృధ్వీ చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్‌ఒ మానే కృష్ణమోహన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ కి వినతిపత్రం సమర్పిస్తున్న ఏడుకొండలు

ఫిర్యాదులను తక్షణ పరిష్కరించాలి

స్పందన ద్వారా పోలీస్ శాఖకు వచ్చిన ఏ సమస్య నైనా నిర్లక్ష్యం వహించవద్దని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నిర్వహించిన పోలీసు స్పందనకు ఆయన పాల్గొని అర్జీదరుల నుంచి వినతులు స్వీకరించారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ శ్రీనివాస్, ఇతర పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న సర్పంచ్ లలిత, ఎంపిటిసి రామకృష్ణ

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - గండేపల్లి

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి డిఎస్‌ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సన్మానం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ లలిత ఎంపిటిసి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ బీటు జంక్షన్లో స్తంభం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహమ్మద్‌కు కౌన్సిలర్ నేతల హరిబాబు వినతి పత్రం అందజేశారు. ఈ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చి విగ్రహ నిర్మాణానికి అనుమతులకు చర్చకు తీసుకురావాలని కమిషనర్‌ను కోరారు.

మత్స్యకార నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

8న బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి
ఉప్పాడ గ్రామంలో వచ్చే నెల 8వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభను మత్స్యకారులు విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్ఎ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ పిలుపునిచ్చారు. సోమవారం మత్స్యకార గ్రామాలు కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్, ఉప్పాడలో మత్స్యకార నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ మత్స్యకార సమస్యలు, కాలుష్య పరిశ్రమలపై మే 8వ తారీఖున ఉప్పాడ సెంటర్లో కాకినాడ, తుని, పిఠాపురం నియోజకవర్గాలు కలిసి భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తదితర నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందలేదని, బోట్, ఆయిల్ సబ్సిడీ కార్డులు, వలలు, రక్షణ పరికరాలు అందట్లేదని తెలిపారు. మత్స్యకార సమస్యల మీద చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సూరాడ నాగేశ్వరావు, బాదిన నాగేశ్వరావు, సూరాడ రాజు, తిక్కాడ తాతారావు, మత్స్యకార నాయకులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

టిడిపి శిక్షణ తరగతులలో వనమాడి కొండబాబు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
వైసిపి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణించాలంటే టిడిపి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమాడి కొండబాబు అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, లైట్ ట్రైన్ ప్రొటీజ్, సోషల్ మీడియా తదితర అంశాలపై కాకినాడ సిటీ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన శిక్షకులుగా సాయి దత్త, శివశంకర్, దినేష్ దత్త వ్యవహరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, గదులు సాయిబాబా, నసింహదేవర విశ్వనాథం, తాజుద్దీన్, కలగా శివాజీ, బచ్చు శేఖర్, అమన్ జైన్, పైల రామకృష్ణ, ఎండీ ఖాన్, పి. శేషగిరిరావు, మేడిశెట్టి చిన్న, పాలిక నాని, దుర్గారావు, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు

ప్రజాశక్తి - కాకినాడ
సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఇద్దరు అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పిస్తూ కారుణ్య నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న దొరబాబు

అదుపు తప్పిన స్కూల్ బస్సు

- పిల్లలకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - పెద్దాపురం
పెద్దాపురం మండలం ఆర్బి పట్నం నుంచి వాలు తిమ్మాపురం రహదారిలో వెడుతున్న భాష్యం స్కూల్ బస్ తోట చెరువు సమీపంలో సోమవారం అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ఆ సమయం లో బస్సులో ఉన్న సుమారు 15 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరూ తీవ్ర భయాందోళన కు గురై ఆహాకారాలు చేశారు.ఇది గమనించిన స్థానికులు, రహదారిలో వెళ్లేవారు వెంటనే స్పందించి పిల్లలను బస్సులో నుండి సురక్షితంగా కిందకు దింపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు మాత్రం స్వల్ప గాయాలయ్యాయి.వారికి స్థానిక ప్రభుత్వా సుపత్రిలో చికిత్స చేశారు.స్కూలు సమయం ముగిసిన తర్వాత విద్యార్థులను ఇంటికి తీసుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు స్థానిక ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయపడిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పరామర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ వి సురేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

చంద్రబాబు పాలన మళ్లీ రావాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్
రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే చంద్రబాబు రావాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్య నారాయణ మూర్తి అన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేటలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాసంశెట్టి రాంబాబు, తోలుం రామకృష్ణ, వాసంశెట్టి సతీష్, పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - కాకినాడ
రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, కాకినాడ నగరంలోను అత్యధిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుక ఉన్నారని కాకినాడ నగర ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గడప గడపకు వైయస్సార్, జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళుతున్నప్పుడు ప్రజల నుంచి ప్రభుత్వానికి అండగా వస్తున్న స్పందన చాలా సంతృప్తి ఇస్తోందన్నారు. ప్రజలకు ఎవరికైనా సంక్షేమ పథకాలు రాకపోతే అది వారి రికార్డు సమస్య అయి ఉండవచ్చని తెలిపారు. కాకినాడలో ఉన్న ప్రతి డివిజన్ లో తనతో పాటు ఇతర వైసిపి నాయకులు కలసి ప్రతి ఇంటి గడప వెళ్ళి, వాళ్ళ సమస్యలు వింటున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్టికర్లు తమ గుమ్మాలకు అంటించుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టాలు ఇచ్చి, స్థలాలు ఇవ్వని లబ్ధిదారులకు త్వరలో అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే టీడ్కో ఇళ్ల అప్పగింత కూడ త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ మధ్య కొందరు నాయకులు సెల్ఫీ చాలెంజ్ లు చేస్తున్నారని, అటువంటి వారు ఓ సెల్ నెంబర్ ఇస్తే కాకినాడలో తాము చేస్తున్న అభివృద్ధి, తమ నాయకులు, కార్యకర్తలు ఫోటోలు వాట్సప్ చేస్తారని ఎంఎల్ఎ తెలిపారు. సమావేశంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర లక్ష్మీ ప్రసన్న ,మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

లేఅవుట్‌ను సందర్శించిన కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్‌కుమార్ సోమవారం కొమరగిరి లేఅవుట్‌ను సందర్శించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ లబ్ధిదారులకు స్థలాలు కేటాయించిన అక్కడి లేఅవుట్‌లో జరుగుతున్న గృహనిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14,866 మంది లబ్ధిదారులకు ప్రస్తుతం 5,300 ఇళ్లు గ్రౌండ్ అయ్యాయని, ఇంటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ పీడీ సుధాకర్ పట్నాయక్ కమిషనర్‌కు వివరించారు. లేఅవుట్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న గృహనిర్మాణ సామగ్రి నాణ్యత నిర్ధారణ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి ఇటుకల నాణ్యతను పరీక్షించారు. గృహనిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ డిఈ సత్యనారాయణరెడ్డి, గృహనిర్మాణశాఖకు చెందిన ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సామగ్రి తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మహేష్‌కుమార్

వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ నిర్మాణం పూర్తిచేయాలి

వ్యర్థ జలాలను శుద్ధి చేసే సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఏటిమొగలో జరుగుతున్న ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎస్‌టిపి ద్వారా వ్యర్థ జలాలు శుద్ధి చేసే విధానాన్ని, ప్లాంట్ నిర్మాణ ప్రగతిని డిఈ మాధవి కమిషనర్‌కు వివరించారు. సుమారు 75 సెంట్ల విస్తీర్ణంలో 5 ఎం ఎల్ డి సామర్థ్యంతో రూ.29 కోట్ల వ్యయంతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని, సుమారు ఆరు నెలల వ్యవధిలో ఇది పూర్తిఅయ్యే అవకాశం ఉందని వివరించారు.అనంతరం రెవెన్యూ కాలనీలో తడిచెత్తను ప్రోసెసింగ్ చేసి ఆర్గానిక్ కంపోస్టు తయారు చేసే ప్రక్రియను, కరణంగారి జంక్షన్ ప్రాంతంలో పారిశుధ్య పనులను కూడా కమిషనర్ పర్యవేక్షించారు. ఆయన వెంటఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ శివన్నారాయణకు సన్మానం

ప్రజాశక్తి- తాళ్లరేవు
ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిగా మండల పరిషత్‌కు వచ్చిన సందర్భంగా తాళ్ళరేవు ఎంపిపి రాయుడు సునీత ఆధ్వర్యంలో శివన్నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం సందర్భంగా ర్యాలీలో పాల్గొని అనంతరం ప్రమాణ స్వీకార సభకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, ఎంపి చింతా అనురాధ, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్, పుదుచ్చేరి ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, వైసిపిశ్రేణులకు శివన్నారాయణ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్దన్ రావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, దూలిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి నాగరాజు, ఎంపిడిఒ ఎం. అనుపమ, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవ మూర్తి, సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ శివన్నారాయణను సత్కరిస్తున్న ఎంపిపి సునీత, జడ్‌పి మాజీ చైర్మన్ జనార్దన రావు తదితర నాయకులు

యానాం వార్తలు

టోర్నీ విజేత యానాం జట్టుకు ట్రోఫీలను అందజేస్తున్న నిర్వాహకులు

బ్యాడ్మింటన్ టోర్నీ విజేత యానాం జట్టు

ప్రజాశక్తి - యానాం
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో నిర్వహించిన కిరణ్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నీలో యానాం జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 23 రాత్రి ఎస్ఆర్ఎంఎ ఆఫీసర్స్ క్లబ్ స్టేడియంలో నిర్వహించిన డబుల్స్ ఫైనల్లో బెస్ట్ ఆఫ్ త్రీలో ఎస్ఆర్ఎంఎ ఆఫీసర్స్ క్లబ్‌పై యానాం జట్టు విజయం సాధించిందని సోమవారం నిర్వాహకులు తెలిపారు. యానాం తరపున ఆడిన విజేతలుగా నిలిచిన పట్టా రామకృష్ణ, దునే మురళికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్వారంపూడి వీరభద్రారెడ్డి, హరీష్‌లు ట్రోఫీలను అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన తుని పట్టణానికి చెందిన క్రీడాకారులు జగన్, రామకృష్ణలకు బహుమతులు అందజేశారు.

తలాటం సురేష్‌కు జాతీయ ఉత్తమ సర్జన్ అవార్డు

ప్రజాశక్తి - కాకినాడ
చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దుర్గ్ నగరంలో ఈనెల 22న జరిగిన 19వ ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కనైన్ ప్రాక్టీస్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పశు సర్జరీ విభాగంలో కాకినాడకు చెందిన పశు వైద్యులు తలాటం సురేష్‌కు జాతీయస్థాయిలో ఉత్తమ సర్జన్‌గా కామధేను వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దక్షింకర్ నుంచి అవార్డు అందుకున్నారు. డాక్టర్ టివి సురేష్ కుమార్ కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం వెటర్నరీ డిస్పెన్సరీలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన 1998 తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయంలో బివి ఎస్‌సి అండ్ ఎఎంలో డిగ్రీ పొంది, 2000లో బెంగళూరు పశువైద్య కళాశాలలో సర్జరీ విభాగంలో డిగ్రీ పొందారు. డాక్టర్ తలాటం సురేష్‌కు జాతి స్థాయిలో ఈ అవార్డు రెండవది, గతంలో అమృత్‌సర్ లో 2019లో జరిగిన పశు వైద్య సదస్సులో ఉత్తమ అవార్డు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ టీవీ సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

అవార్డు అందుకుంటున్న సురేష్

కుల మత సామరస్యం ముఖ్యం

ప్రజాశక్తి - కాకినాడరూరల్
కులమతాలకు అతీతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ మన లక్ష్యమైనందున మనందరి మధ్య ఐకమత్యం అవసరమని న్యాయవాది కె.శ్రీరామరాజు పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మానవ ఐకమత్య దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక హక్కులలో వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉన్నప్పటికీ ఇతర కుల మతస్తుల మనోభావాలను దెబ్బతీయకుండా, అందరిని సమానంగా చూడటం మనందరి బాధ్యత అని శ్రీరామరాజు తెలిపారు. కుల, మత, రాజకీయ విభేదాలు రెచ్చగొట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఫ్లెక్సీలకు, విగ్రహాల ధ్వంసం చేస్తూ కుల మతాలను అంటగట్టి వివాదాలకు రెచ్చగొడుతూ ఆందోళనలు చేస్తూ ట్రాఫిక్‌కు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు. సమాజంలో శాంతియుతంగా అందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు. అడబాల రత్న ప్రసాద్, వాకర్స్ పాల్గొన్నారు.

కోలుకుంటున్న విద్యార్థిని లక్ష్మి

ప్రజాశక్తి - కాకినాడ
పాఠశాల నుండి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి లక్ష్మి కోరమండల్ ఆసుపత్రి యాజమాన్యం అద్భుతమైన చికిత్సతో మరలా సంతోషంగా కోలుకుంటోంది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ వర్షిత పాఠశాల నుండి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాళ్లకు గాయాలయ్యాయి. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే స్కానింగ్‌ల అనంతరం ఆమె ఫైబులా ఖైండల్, టిబియల్ కాండిల్ దిగువ భాగంలో బహుళ పగుళ్లకు గురైందని వైద్యులు గుర్తించారు. వైద్యులు విరిగిన ఎముక భాగాలను శస్త్ర చికిత్స ద్వారా సిరిచేయాలని సూచించారు. అయితే లక్ష్మీ తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల కోరమండల్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎవి జోసెఫ్, జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో శస్త్ర చికిత్స నిర్వహించారు. కోరమండల్ ఆసుపత్రిలో కొద్దిరోజుల్లోనే లక్ష్మి తన కాళ్లతో తిరిగి నడవడం కూర్చోవడం మోకాలు వంచడం మొదలుపెట్టింది. రెండు నెలల తర్వాత కూతురు పూర్తిగా కోలుకోవడంతో తమ బిడ్డను తిరిగి నడవగలిగేలా చేసిన కోరమండల్ ఆసుపత్రి సిబ్బందికి చిన్నారి లక్ష్మీ వర్షిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

'ఆదిత్య' విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి
సూరంపాలెంలో గల ఆదిత్య ఫార్మసీ కళాశాల నందు ఫార్మసీ విద్యార్థుల కొరకు నిర్వహించిన ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ టూల్స్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్ అనే కార్యక్రమానికి అతిధులుగా ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ప్రిన్సిపాల్ డాక్టర్. డోలా సంజయ్ మరియు మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పులి దానయ్య పాల్గొని ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ టూల్స్ గురించి వాటి ఉపయోగముల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్ మాట్లాడుచూ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంప్యూటరైజ్డ్ టూల్స్ కరోనా ఉధతంగా ఉన్న సమయములో ఏవిధముగ ఉపయోగపడ్డాయో వివరించారు.అనంతరం ముఖ్య అతిథులను దుశ్శాలువా జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - జగ్గంపేట
జనసేన పార్టీకి చెందిన పలువురు టిడిపి లోకి చేరారని సోమవారం జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ తెలిపారు. మండలం జనసేన పార్టీ కార్యదర్శి బద్ది సురేష్, అతని అనుచరులు బద్ది రాము, బద్ది గిరిబాబు, ఆకుల ప్రసాద్, బద్ది శ్రీను, త్రిపుర శెట్టి వీరబాబు, కాకర నాగబాబు, పురం శెట్టి లక్ష్మి, గల్లా వెంకటలక్ష్మి, త్రిపురశెట్టి సోమరాజు, నక్కన రాణి, కర్రి వినయ్ తదితరులు టిడిపిలో చేరారు. జ్యోతుల నెహ్రూ వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సురేష్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని జె.కొత్తూరులో మరింత బలపరుస్తూ ముందుకు సాగుతానన్నారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న వికలాంగులు

వికలాంగుల చట్టం అమలుకు డిమాండ్

ప్రజాశక్తి-మండపేట
వికలాంగుల చట్టం 2016 పటిష్టంగా అమలు చేయాలని జిల్లా వికలాంగుల ఉపాధ్యక్షులు ఎస్ శివశంకర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికలాంగుల సమస్యల పరిష్కారానికి అమలాపురంలోని స్పందనలో అధికారులకు వినతి పత్రం అందించారు. వివాహ ప్రోత్సాహక బహుమతిని రూ.5,0వేలకు పెంచి ఆన్లైన్ దరఖాస్తులను ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన వికలాంగులకు మోటారైజ్డ్, ఇతర ఉపకరణాలను చదువుతోసంభంధం లేకుండా తక్షణమే అందచేయాలని తదితరు డిమాండ్లతో కూడిన ఎంత పత్రం అందజేశారు.

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రము అందుకుంటున్న వర్మ

సుమన్‌వర్మకు ప్రశంసా పత్రం అందజేత

ప్రజాశక్తి-అమలాపురం
అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జంపన సుమన్ వర్మ కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రము లభించింది. ఈ నెల 22, 23 వ తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన 5వ లయన్స్ డిస్ట్రిక్ట్ 316బి కన్వెన్షన్ లో ఈ అవార్డు అందుకున్నారు.అమలాపురం లయన్స్ క్లబ్ ద్వారా చేసిన సర్వీసులకు ఈ పత్రం లభించింది.లయన్ డాక్టర్ గోకరకొండ నాగేంద్రరావు, 3వ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎండర్సీ లయన్ వి. విజయ్ కుమార్ రాజు జిల్లా గవర్నర్ లయన్ మోటూరి మంగతాయారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి -అంబాజీపేట
వాతావరణ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి కోతలు వాయిదా వేసుకోవాలని ఇంచార్జ్ ఎంపిడిఒ రత్నం రాజు వ్యవసాయ అధికారి సిహెచ్‌డి.విజయకుమార్ అన్నారు అకాల వర్షాల కారణంగా వరి కోతలు పూర్తయి రాసులపై ఉన్న ధాన్యాన్ని ఇరుసుమండ, ముక్కామల గ్రామాల్లో సోమవారం వారు పరిశీలించారు .మండల పరిధిలో 3024 ఎకరాలలో రబి సాగు చేయగా 220 ఎకరాల వరి కోతలు పూర్తి కాగా 48 ఎకరాల ధాన్యం రాశులుగా 151 టన్నులు ఉన్నాయన్నారు. వరి పనలు తడిసినట్లయితే ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే రంగు మారకుండా మొలక రాకుండా ఉంటుందని రైతులకు ఏఓ సూచించారు. **కపిలేశ్వరపురం** తుఫాను ప్రభావం పట్ల రైతులు వరి కోతలు రెండు రోజులు వాయిదా వేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. మండలంలోని అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను, తడిచిన ధాన్యాన్ని తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ లు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు పలు సూచనలు సలహాలు వివరించారు.

ముక్కామలలో ధాన్యం పరిశీలిస్తున్న ఎంపిడిఒ,ఎఒలు

హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీపై శిక్షణ

ప్రజాశక్తి -యంత్రాంగం
పలుచోట్ల హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీపై శిక్షణ సోమవారం నిర్వహించారు. వివరాలు ఇవి..

సామర్లకోటరూరల్ సామాజిక తనిఖీ ద్వారా బహుళ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నెల 19వ తేదీన విజయవాడలో 142 మంది మాస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు కూడా శిక్షణ ఇచ్చారని సామర్లకోట ఎంఇఒ వై శివరామ కృష్ణయ్య తెలిపారు. సామర్లకోట మండలం పనసపాడులో ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో మండల పరిధిలో హెచ్‌ఎంలకు సామాజిక తనిఖీ అంశంపై ఒకరోజు శిక్షణ సోమవారం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ వరకూ వివిధ మండలాలలోఈ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. దీనివల్ల పాఠశాలల్లో సిబ్బంది పనితీరు మెరుగు పడడమే కాకుండా, లోటుపాట్లు తెలియడంతో పాఠశాల అభివద్ధికి తోడ్పడుతుందన్నారు శిక్షణానంతరం పాఠశాలలో విద్యాకమిటీ సమక్షంలో సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో 75 మంది హెచ్‌ఎంలు పాల్గొనగా, రిసోర్సు పర్సన్ గా పి. శేఖర్ వ్యవహరించారు. **పెద్దాపురం** ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని ఎంఇఒ సిహెచ్ వి సత్యనారాయణ అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సోషల్ ఆడిట్ శిక్షణా తరగతులు నిర్వహించారు. సామాజిక తనిఖీలో పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సామాజిక, ఆరోగ్య భద్రత,భౌతిక భద్రత, నిధుల విడుదల, ఖర్చుల వివరాలు,ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, ప్రగతి, మధ్యాహ్న భోజనం, యూనిఫాం పాఠ్యపుస్తకాలు, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలన్నీ ఉంటాయన్నారు. ఈ శిక్షణా తరగతులను హెచ్ ఎంలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 79 మంది హెచ్‌ఎంలు పాల్గొన్న ఈ శిక్షణా తరగతులలో రిసోర్సు పర్సన్ ఎం.శివయ్య పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. **మండపేట** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ నాయుడు రామచంద్రరావు మాట్లాడుతూ మండలం లోని 68 పాఠశాలలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇచ్చామన్నారు. విద్యావ్యవస్థలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీలకు సామాజిక తనిఖీ యాప్‌పై శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంఇఒ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఇఒ పి.రాంబాబు, రిసోర్స్ పర్సన్స్ గోవిందరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

'మా నమ్మకం నువ్వే జగనన్న'కు విశేష స్పందన

ప్రజాశక్తి - సామర్లకోట
రాష్ట్రంలో మా నమ్మకం నువ్వే జగన్ మెగా సర్వేలో వైసిపి ప్రభుత్వానికి వచ్చిన స్పందన ఎంతో ఆనందదాయకంగా ఉందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు వెల్లడించారు. పట్టణ వైసిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం మెగా సర్వేపై రిపోర్టును మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ నెల 7న ప్రారంభించిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం ద్వారా 15 రోజులుగా రాష్ట్రంలో ఏడు లక్షల మంది ప్రజా సైనికులతో కుటుంబాలను కలిశామన్నారు. దానిలో గత నాలుగేళ్లలో వైసిపిపాలన, అమలు చేస్తున్న సంక్షేమ కార్య క్రమాల పైనా, గత ప్రభుత్వం వైఫల్యాలు, హామీలు అమలు చేయకపోవడం పై ప్రజలకు అవగాహన కల్పించి సర్వే చేపట్టినట్లు తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో పరిశీలిస్తే 94 వేల గడపలు ఉండగా ఇప్పటివరకు 82 వేల గడపలను తమ సైనికులు సంద ర్శించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారన్నారు. సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 915/2021
Between:
పసల సూర్యకుమారి -వాది
AND
పెంటపాటి రాంబాబు -ప్రతివాది
ప్రతివాది: పెంటపాటి రాంబాబు, S/o. సూర్యరావు, హిందువు, వయస్సు 48 సం॥లు, R/o. D.No. 2-113, కె.గంగవరం, రామచంద్రపురం మండలం, తూ॥గో॥జిల్లా.
పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసులు కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై నంబరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 01-5-2023వ తేదీన** వాయిదా కలదు. కావున ఈ వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10 గం॥ 30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోగలరు. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఐ.వి.రమణమూర్తి, అడ్వకేట్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-4-23 సెల్: 9963353412

SANDHYA INSTITUTE OF PHYSIOTHERAPY & REHABILITATION
(A Unit of SIMS Group of Institutions, Guntur.)
R.R. Road, KAKINADA-533 001, Ph: 98495 03803, 97039 84444
ADMISSION NOTIFICATION (2022-23)
COURSE | ELIGIBILITY
MPT (Master of Physiotherapy) | B.P.T.

నాట్కో ఫార్మా షేర్ సర్టిఫికెట్ పడిపోయినది
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేటకు చెందిన అప్పన రాజేంద్రప్రసాద్, S/o. నాగేశ్వరరావు నాట్కో ఫార్మా షేర్ సర్టిఫికెట్ పడిపోయినది. పోలియో నెం. 036915 (100 Shares) ది. 27-03-2023వ తేదీన అంబాజీపేట షాపుకు వెళ్ళుచుండగా నా ఫార్మా షేర్ సర్టిఫికెట్ మార్గమధ్యంలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
అప్పన రాజేంద్రప్రసాద్
S/o. నాగేశ్వరరావు, అంబాజీపేట,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9440103651

దస్తావేజులు పోయినవి
పూర్వం తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, శాంతి నగర్, గెజిటెడ్ ఆఫీసర్సు కాలనీ, భాష్యం స్కూలు దగ్గర, డోరు నెం. 3-16సి-53 రు కాపురస్తులు **రావిపల్లి సత్యదేవ ప్రసాదరావు అనే ప్రసాదరావు గారి భార్య రావిపల్లి ఉషారాణి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా యొక్క ఆస్తి అనగా ఖాళీ స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ డాబా ఇల్లుకు సంబంధించి ది. 30-6-1997వ తేదీన రావిపల్లి రంగారావు మరియు రావిపల్లి సుభద్రమ్మ గార్లు కొనుగోలు చేసిన **(1) దస్తావేజు నెం. 5883/1997 (SRO, కాకినాడ) మరియు (2) దస్తావేజు 5884/1997 (SRO, కాకినాడ)** గల లింకు దస్తావేజులను జిరాక్స్ నిమిత్తం ది. 12-4-2023వ తేదీన మా ఇంటి నుండి సినిమా రోడ్డులో గల కాకినాడ మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదురు వీధిలో గల జయ రెసిడెన్సీ దగ్గరలో గల జిరాక్స్ షాపుకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
రావిపల్లి ఉషారాణి
W/o. రావిపల్లి సత్యదేవ ప్రసాదరావు అనే ప్రసాదరావు,
డోర్ నెం. 3-16సి-53రు, శాంతినగర్,
గెజిటెడ్ ఆఫీసర్సు కాలనీ, కాకినాడ అర్బన్ మండలం,
కాకినాడ జిల్లా, సెల్: 9032026515